క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బాలునాయక్



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఆయన దేవరకొండ నియోజకవర్గానికి రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడంపై పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ సమగ్రాభివృద్ధికి సహకరించాలని సీఎంను ఆయన కోరారు. ఆయన వెంట నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ఉన్నారు.

ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన గిరిజన జాతుల హక్కులను వారి ప్రయోజనాలను పరిరక్షించడంలో ఎస్టీ కమిషనర్ సహాయపడుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గిరిజన జాతుల సమస్యలను, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా భరత్‌కుమార్



కొండమల్లేపల్లి : బీజేపీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడిగా భూత రాజు భరత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాంబశివగౌడ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన కరాటే శిక్షణ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నవజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు నెలల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి వారికి వివిధ బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30ఏళ్లుగా బూడిద సైదులు, బాండావత్ రామకృష్ణ నాయక్‌లు అనేక మంది కరాటేలోని మెలకువలు నేర్పించి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు, పాఠశాల ప్రిన్సిపల్ చార్లెస్, కరాటే మాస్టర్ బాండావత్ రామకృష్ణానాయక్ తదతరులు పాల్గొన్నారు.

గొడవలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ : తమ సొసైటీలో గొడవలు సృష్టిస్తున్న మాలోతు లాలుపై చర్యలు తీసుకోవాలని ది హమాలి కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు ధనావత్ బాబు, మాలోతు నాగులు కోరారు. మంగళవారం వారు స్థానికంగా మాట్లాడారు. డీపీఎస్‌గా రిటైర్మెంట్ అయిన మాలోతు లాలు ఎఫ్‌సీఐ ద్వారా పెన్షన్ పొందుతూ తిరిగి సొసైటీలో మేస్త్రీగా చలామణి అవుతూ సభ్యుల మధ్య గొడవ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. ఇతడిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

కంపచెట్ల తొలగింపు



క్రీడా ప్రాంగణంలో తొలగించిన కంపచెట్లు, పశువుల కొట్టాలు

కొండమల్లేపల్లి : పెండ్లిపాకల గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో అస్తవ్యస్తంగా మొలచిన కంపచెట్లు, గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలు అనే వార్త గతవారం సాక్షి దినపత్రిలో ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు తెలంగాణ క్రీడా ప్రాంగణంలో కంపచెట్లను మొత్తం తొలగించారు. అలాగే రైతులు ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలను తొలగించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కళ తప్పిన పల్లె ప్రకృతి వనం



పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన మొక్కలు

కొండమల్లేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని, భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశంతో లక్షలో వెచ్చించి పల్లె ప్రకృతి వనాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాని ప్రస్తుతం అవి అధికారులు ఉదాసీనతతో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నంనేనిపల్లి గ్రామపంచాయతీలోని పల్లె ప్రకృతి వనం సుమారు రూ.1,83,000 వెచ్చించి ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారం మొత్తం కంపచెట్లతో నిండిపోయింది. కనీసం బోర్డు కూడా కనిపించే పరిస్థితి లేదు. ప్రవేశ ద్వారానికి ఉన్న ఇనుప గేట్లు విరిగిపోవడంతో మూలకు పడేశారు. ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నడం బీరు సీసాలు కనిపిస్తున్నాయి. ఇందులో మొక్కలు ఎండిపోయాయి. అధికారులు నిర్లక్ష్యానికి గురవుతుంది. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



ధ్వంసమైన గేటు



పల్లె ప్రకృతి వనాన్ని కమ్మేసిన కంపచెట్లు



ప్రకృతి వనంలో మద్యం సీసాలు

35ఏళ్ల తరువాత ఒక దగ్గరికి..



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల 1989–90 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 35ఏళ్ల తరువాత అందరూ ఒకే దగ్గర కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులు చింతరెడ్డి ముత్యంరెడ్డి, కె.రాజలింగం, ఎం.యాదగిరి, ఎ. అశోక్‌కుమార్ , ఎ. సత్యంరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులోనూ ఒకరికొకరు అండగా ఉండాలని అన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేతను ఆపాలి

పెద్దవూర : విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను మూసివేయాలన్న ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన డీవైఎఫ్‌ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 298 ప్రభుత్వ పాఠశాలలను జీరో ఎన్‌రోల్‌మెంట్ పేరుతో మూసి వేయాలని చూడటం సరికాదన్నారు. మౌలిక వసతులు కల్పించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా బడిబాట కార్యక్రమాన్ని తూతూమంత్రంగా కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి తరి రామకృష్ణ, కారింగు ప్రవీణ్, కోటి, శివ, శంకర్, గిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో మాట్లాడుతున్న మల్లం మహేష్

భవిత కేంద్రాల నిర్మాణ పనుల పరిశీలన



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిత కేంద్రాల్లో తప్పనిసరిగా ర్యాంప్, రెయిలింగ్, టాయిలెట్లు, తాగునీరు సదుపాయం కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రం నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడారు. కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గీత వృత్తిని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నల్లగొండ టౌన్: ప్రభుత్వం గీత వృత్తిని నిర్వీర్యం చేస్తూ గీత కార్మికుల పొట్టలు కొడుతోందని గీతా పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి అన్నారు. మంగళవారం నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన గీత పనివారల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలని, ట్యాంక్ బండ్‌పై మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు మాట్లాడుతూ చనిపోయిన గీత కార్మికుల పింఛన్ వారి భార్యలకు వితంతు పింఛన్‌గా మార్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సురిగి చలపతి, వనం వెంకన్న, నకరికంటి స్వామి, లెనిన్, అక్కలయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

దేవరకొండ : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఐదో వార్డులో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 100రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణకు వచ్చే వాహనాలకు ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలని ఆయన సూచించారు. ఇళ్లల్లో ఉండే చెత్తను బహిరంగ ప్రదేశాలు, ఓపెన్ ప్లాట్లలో పడేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సక్రునాయక్, తదితరులున్నారు.



తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ : రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తుంగపాడులో 344, తక్కెళ్లపాడు 43 దరఖాస్తులు వచ్చాయి. బుధవారం హైదలాపురంలో రెవెన్యూ సదస్సు జరగనుంది. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, డీటీ ప్రవీణ్‌కుమార్, రజినీకాంత్, ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వాసవి పాల్గొన్నారు.

దేవరకొండ : దేవరకొండ మండలం మైనంపల్లి ఆధ్వర్యంలో దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురి నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఐ నర్సింహులు, ఎంపీడీఓ డానియల్, కొర్ర రాంసింగ్, రెవెన్యూ అధికారులు, తదితరులున్నారు.

త్రిపురారం : తెలంగాణ భూ భారతీ చట్టంలో భాగంగా ప్రభుత్వం నిర్వహించే రెవెన్యూ సదస్సులు మండల రెవిన్యూ అధికారులు ప్రారంభించారు. మంగళవారం మండలంలోని అంజనపల్లి, పెద్ద దేవుల పల్లి గ్రామాల్లో అధికారులు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్‌ఐలు సైదులు, సంతోష, సిబ్బంది తదితరులు ప్పాన్నారు.

కొండమల్లేపల్లి : రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నరేందర్ కోరారు. మంగళవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి, చెన్నంనేనిపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలరాజురెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఆర్‌ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

384 దరఖాస్తులు స్వీకరణ

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో భూ భారతీపై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో 384 దరఖాస్తులను తహసీల్దార్ రాగ్యానాయక్ స్వీకరించారు. ఈ దరఖాస్తుల్లో 102 మిస్సింగ్ సర్వే నంబర్లు, రెండు దరఖాస్తులు తహసీల్దార్ వద్ద డీఎస్ పెండింగ్ దరఖాస్తులు, 182 సాదా కాగితాలతో దరఖాస్తులు, 95 దరఖాస్తులు ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉండి ఎటువంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వం ద్వారా పట్టాలని ఇవ్వాలని దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్యాం సుందర్, శ్రీకాంత్ తదితరులున్నారు.



మిర్యాలగూడ : తుంగపాడులో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

హాలియా : మండలంలోని అన్నారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను మంగళవారం అనుముల మండల ఇంచార్జ్ తహసీల్దార్ రఘు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నవీన్‌కుమార్, ఏఆర్‌ఐ అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, చిరంజీవి, సత్తిరెడ్డి, రాకేష్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన పెద్దవూర రెవెన్యూ క్లస్టర్ సదస్సులో తహసీల్దార్ జె.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు పెద్దవూరలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 58దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అశోక్, దండ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది, పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని బొకమంతలపహాడ్‌లో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసీల్దార్ జంగాల కృష్ణయ్యలు ఈ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు దాడి రాజిరెడ్డి, సందీప్, సైదులు, అనిల్, జనార్ధన్ గౌడ్, అనిల్, జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని చింతలపాలెంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీటీ నాగమణి, ఆర్‌ఐ లక్ష్మీకాంత్, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలోని పాములపాడు, అభంగాపురం గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాములపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సురేష్ పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. పాములపాడు గ్రామంలో 70, అభంగాపురం గ్రామంలో 45 మొత్తం 115 దరఖాస్తులు రైతుల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రేణుక, ఇన్‌చార్జి ఆర్‌ఐ నాగయ్య, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, సిబ్బంది ఉపేందర్, రవితేజ తదితరులు ఉన్నారు.



హాలియా : అన్నారంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు

చింతపల్లి : గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే అందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని తహసీల్దార్ రమాకాంత్ శర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేల్వలపల్లిలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సునీత, రెవిన్యూ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, వాల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని జూనూతుల గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ పి. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చనమల్ల యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ కంచర్ల జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వయ్య పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని ముదుదండ్ల, చందంపేట గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. తహసీల్దార్ శ్రీధర్‌బాబు పాల్గొని భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ హేమలత పాల్గొని మాట్లాడారు. గ్రామంలో మొత్తం 168 మంది తమ భూసమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ కోటేశ్వరి, ఆర్‌ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, జూనియర్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

మిర్యాలగూడ : రైతులు నాణ్యమైన విత్తనాలను వాడి అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో రైతువేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జూన్ 12న ఏరువాక కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క రైతు నాగలి పట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతులకు మినీకిట్స్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, గుండు నరేందర్, షేక్ జిందా, శంకర్‌రెడ్డి, పొలగాని శ్రీనివాస్, ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, రైతులు దర్శానయ్య, సూర్యనాయక్, చల్లారెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రభుత్వం 'నాణ్యమైన విత్తనం –రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా అభ్యుదయ రైతులకు వరిలో 30 రైతులకు ఫౌండేషన్ సీడ్ కే ఎన్ ఎం –1638, 15 మంది రైతులకు పెసర్లు ఎంజీజీ–385 రకం ఫౌండేషన్ విత్తనాలు మంగళవారం అందజేశారు. మార్కెట్ చైర్మన్ సత్యం, వ్యవసాయాధికారి ఎం మునికృష్ణయ్యలు పాల్గొని విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో విజయచంద్ర, తనూజ, రైతులు మోసాల శ్రీను, పోలె రవి, చర్క శీను, పలువురు రైతులు పాల్గొన్నారు.

హాలియా : రైతులు నాణ్యమైన విత్తనాలతో పంటను లాభసాటిగా మార్చుకోవాలని కొత్తపల్లి పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, పాలెం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త రామకృష్ణ అన్నారు. అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో నిర్వహించిన గ్రామ గ్రామాణ నాణ్యమైన విత్తనం.. లాభసాటి వ్యవసాయానికి సోపానం అనే కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అధిక దిగుబడి కోసం ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన కేఎన్‌ఎం 1638 రకం వరి, ఎంజీజీ–385 పెసర విత్తన సంచులను పలువురు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : రైతులకు నాణ్యమైన విత్తనాలను ప్రతి గ్రామానికి అందించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని గుర్రం సరిత, మండల మానటరింగ్ అధికారి డాక్టర్ కిరణ్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో 'గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనాలు' అనే కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలను అందించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నరేష్ తదితరులున్నారు.



మిర్యాలగూడ : రైతులకు విత్తన ప్యాకెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కొండమల్లేపల్లి : మండలంలోని 14 రెవెన్యూ గ్రామాల్లో ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ఇద్దర చొప్పున 28మంది రైతులకు 10 కేజీల వరి విత్తనాలు, మరో 14 మంది రైతులకు ఒక్కొక్కరికి 4 కేజీల పెసర విత్తనాలు మంగళవారం రోజున మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గాజినగర్ రైతు వేదికలో ఏఓ జానకీ రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ప్రొఫెసర్ లతీఫ్‌పాషా, ఏఈఓ సురేష్, మహేష్ రైతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుంచి చేపడుతున్న 'నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం ' అనే కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ డాక్టర్ టి. సుప్రజ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. హర్షిత, ఏఈఓలు జ్యోతి, సుష్మిత, రామాంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీదేవిలు అన్నారు. మంగళవారం పెద్దఅడిశర్లపలి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల రైతు వేదికలో 'నాణ్యమైన విత్తనం–రైతు నేస్తం ' కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో అభ్యుదయ రైతులను ఎంపిక చేసి వారికి కేఎస్‌ఎం 1638 వరి విత్తణాలు, ఎంజీజీ 385 పెసరు విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మణిపాల్‌రెడ్డి, ఏవో పాండు, ఏఈఓలు సర్దార్, జ్యోతి, రైతులు తదితరులున్నారు.



కొండమల్లేపల్లి : విత్తనాలను అందజేస్తున్న అధికారులు

చింతపల్లి : గ్రామాల్లో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి తయారు చేసిన వరి పెసర విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నరసింహ, మౌనిక, మధు, అనంతలక్ష్మి, శ్రీలత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

పెద్దవూర: వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, సలహాలను రైతులు పాటించాలని అప్పుడే అధిక దిగుబడులు సాధించవచ్చునని పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం గ్రామానికి ముగ్గురు రైతులకు కేఎస్‌ఎం 1638 రకం వరి, పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జె.శ్రీనివాస్‌రావు, ఏఓ పి.సందీప్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మయ్య, ఏఈఓలు ఆంజనేయులు, రాము, సైదిరెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, సిద్దార్ధరెడ్డి, రావుల వేణుగోపాల్, కత్తి ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాల్గొన్నారు.

కొప్పోలు విద్యార్థికి ప్రతిభా పురస్కారం

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన బైరవోని అఖిల్ పదో తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో 2024–25 సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ శాఖ ప్రతిభా పురస్కారాలు అందజేసింది. గ్రామానికి చెందిన బైరవోని యాదయ్య కుమారుడు అఖిల్ మిర్యాలగూడ మండలం అవంతీపురం బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 600 మార్కులకుగాను 577 మార్కులు సాధించాడు. ఇలా ఉమ్మడి జిల్లా నుంచి ప్రతిభ చూపి ఎంపికైన ఏడుగురిలో అఖిల్ ఒకరు.అఖిల్ ప్రతిభా పురస్కారంతోపాటు రూ.10వేల నగదు గురుకులాల రాష్ట్ర కారర్యదర్శి సైదులు నుంచి అందుకున్నారు.

త్రిపురారం విద్యార్థినికి..

త్రిపురారం : మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామానికి చెందిన తొడబోయిన ఝాన్సీ పదో తరగతి ప్రతిభా పురస్కారం అందుకుంది. మంగళవారం హైదరాబాద్‌లో 2024–25 సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో ఉంటూ ఆల్ఫా ఉన్నత పాఠశాలలో చదుకొని 600మార్కులగాను 552 మార్కులు సాధించింది. కమిషనర్ బాల మాధవి, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ విద్యార్థిని ఝాన్సీకి రూ.10వేల నగదుతో పాటు ప్రతిభా పురస్కారం అందజేశారు.దీంతో ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపాల్ సలీం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఝాన్సీకి శుభాకాంక్షలు తెలిపారు.



త్రిపురారం : ప్రతిభా పురస్కారం అందుకుంటున్న విద్యార్థి ఝాన్సీ

ఒకే వేదికలో రెండు సమావేశాలు

పెద్దవూర : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఒకే సమయంలో అధికారులు రెండు సమావేశాలను నిర్వహించారు. దీంతో రైతులు అయోమయానికి గురయ్యారు. ప్రభుత్వం రెవెన్యూ గ్రామ పంచాయతీలలో భూ భారతిపై రెవెన్యూ సదస్సులను మంగళవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడానికి షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో మంగళవారం పెద్దవూరలో రెవెన్యూ సదస్సును స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ×నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం₹ కార్యక్రమంపై అదే రైతు వేదికలో వ్యవసాయ అధికారులు రైతులకు సాగు పంటలపై నాణ్యమైన విత్తనం ప్రాముఖ్యతపై వీడియో కాన్ఫరెన్స్‌ను జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఒకే హాల్‌లో ఒకవైపు రెవెన్యూ సదస్సు, మరోవైపు పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించటంతో గందరగోళం ఏర్పడింది. ఒకే సమయంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు అందించిన సూచనలు, సలహాలను ఇవ్వడంతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారు. ఒకే రోజు ఒకే వేదికలో రెండు సమావేశాలు నిర్వహిండం ఏంటని రైతులు చర్చించుకున్నారు.



పెద్దవూర : రైతు వేదికలో రెవెన్యూ సదస్సు, రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు